**వేల సంవత్సరాల క్రితం గంగా నదీ లోయలో జనపదాల నుంచి మహాజనపదాలు ఏర్పడ్డాయి. ఆ లోయలో గల నగరాలు, పండించే పంటలు, గ్రామాలు, పట్టణాల అభివృద్ధి, మగధ రాజ్యం, సైన్యం, పన్నుల విధానం తదితర వివరాలను తెలుసుకుందాం..**

# పట్లా- గ్రామ పెద్ద.. వజ్జి-గణరాజ్యం

**డీఎస్సీ ప్రత్యేకం, సోషల్ స్టడీస్**

**సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం**

- 2,700 సంవత్సరాల క్రితం గంగానదీ లోయలో జనపదాల నుంచి మహాజనపదాలు ఏర్పడ్డాయి.
- ఆధునిక కాలంలో గంగానదీ లోయలో గల నగరాలు- ఢిల్లీ, అలహాబాద్, వారణాసి, లక్నో, కాన్పూర్, పాట్నా
- ఉత్తర భారతదేశ విశాల మైదానాన్ని 'గంగా సింధు మైదానం' అని అంటారు.
- గంగా, యమున నదులు హిమాలయాలు, దక్కన్ పీఠభూమి మధ్య ప్రవహిస్తున్నాయి.
- అధిక వర్షపాతం, హిమాలయాల నుంచి ప్రవహించే అతి పెద్ద నదులు తీసుకొచ్చే ఒండ్రుతో గంగాలోయ మైదానం సారవంతంగా మారింది.
- ఈ నదుల్లో నీళ్లు సంవత్సరమంతా ప్రవహిస్తాయి.
- ఈ మైదానాల్లో అనుకూల ప్రాంతంలో వ్యవసాయం చేస్తూ స్థిరపడిన వారిని సంస్కృతంలో 'జన' అని స్థిరపడిన ప్రాంతాన్ని 'జనపదం' అని అంటారు.
- 2,700 సంవత్సరాల క్రితం ఈ నదుల వెంట స్థిరపడటం మొదలు పెట్టారు. ఇవి పెద్ద పెద్ద గ్రామాలు, పట్టణాలుగా అభివృద్ధి చెందాయి. లోహపు పనిముట్లతో అడవులను నరికి భూములను దున్ని వరి ఇతర పంటలను సాగు చేసేవారు.
- వీటికే మహాజనపదాలు లేదా పెద్ద జనపదాలు అని పేరు.
- 2,500 సంవత్సరాల క్రితం ఏర్పడిన మహాజనపదాలు-16

**మహాజనపదాలు**

1. కాంభోజ- పశ్చిమాన గల చివరి జనపదం
2. అంగ - తూర్పున గల చివరి జనపదం
3. అస్మక- దక్షిణాన గల చివరి జనపదం, ఇది దక్షిణ భారతదేశంలో గల ఏకైక జనపదం

**మహాజనపదాల గురించి తెలుసుకోవడానికి ఆధారాలు**

- గ్రామాలు, పట్టణాల గురించి రెండు రకాల ఆధారాల ద్వారా తెలుసుకోవచ్చు.
- పురావస్తు తవ్వకాలు- వందలాది ప్రాంతాల్లో పురాతత్వ శాస్త్రవేత్తలు తవ్వకాలు జరిపారు.
- ఆ కాలంలో రాసిన పుస్తకాలు- ఇవి అధికంగా మతానికి సంబంధించినవి. అయినప్పటికీ నాటి పాలకులు, గ్రామాలు, పట్టణాల గురించి తెలుసుకోవచ్చు. వీటిని ఎక్కువగా బ్రాహ్మణులు, బౌద్ధ జైన భిక్షువులు సంకలనం చేశారు.
- మహాజనపదాల కాలం నాటి కొన్ని ముఖ్యమైన పురాతత్వ ప్రాంతాలు- ఢిల్లీ, అత్రంజిఖేర, కౌశంబి(అలహాబాద్ దగ్గరలో), పాట్నా, అయోధ్య, రాజ్‌గిర్.
- ఈ కాలంలో రాసిన కొన్ని ప్రధాన గ్రంథాలు ఉపనిషత్తులు, ధర్మ సూత్రాలు, దిగానికాయ, మజ్జిమనికాయ,
హెరిడొటస్ చరిత్ర, స్ట్రాబో రచనలు.

**మహాజనపదాల నాటి గ్రామాలు**

- గహపతి(గృహపతి)- గహపతులు అంటే వ్యవసాయం చేసే భూయజమానులు
- దాసులు (బానిసలు)- యుద్ధాల్లో బందీలై రైతులకు అమ్ముడుపోయిన వారు
- భర్తుకా- కూలీకి వ్యవసాయ క్షేత్రాల్లో, గహపతుల్లో, ఇళ్లలో పనిచేసే కూలీలు.
- గహపతుల వ్యవసాయ క్షేత్రాల్లో వారి కుటుంబ సభ్యులు, బానిసలు,
భర్తుకా అనే కూలీవారు పని చేసేవారు.
- అత్యధిక భూమి గలవారు గ్రామ పెద్ద అవుతాడు. ఇతను గోండుల గ్రామ నాయకుడు పట్లా వలె గ్రామ నాయకుడు.
- రాజు తరపున గ్రామ పెద్ద గ్రామంలో పన్నులు వసూలు చేస్తాడు. కొన్ని సమయాల్లో న్యాయమూర్తిగా, పోలీసు అధికారిగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలు కాపాడుతాడు.
- గ్రామాల్లో అనేక చేతి వృత్తులవారు నివసించేవారు
- కమ్మర్లు- నాగటికర్రులు, గొడ్డళ్లు, బాణాలు తయారు చేసేవారు.
- కుమ్మరి- పంటకు, ధాన్యపు నిల్వకు కుండలు తయారు చేసేవారు.
- వడ్రంగులు- బండ్లు, నాగళ్లు, గృహ సామగ్రి తయారు చేసేవారు.
- గహపతులు వీరికి ధాన్యం ఇచ్చి వారి ఉత్పత్తులు కొనుగోలు చేసి ఉండవచ్చు.

**మహాజనపదాల్లోని నగరాలు**

- పట్టణాల్లో తమ జీవనం కోసం ఇతరుల కోసం కష్టపడి పని చేసే శ్రామిక పేదలు ఎక్కువగా ఉన్నారు.
- వారిలో బానిస సేవకులు, మిగతావారు వస్తువులు తయారు చేసి అమ్మే చేతివృత్తి పనివారు.
- పట్టణాల్లో నివసించే ప్రధాన చేతి వృత్తులవారు, అందమైన కుండలు తయారు చేసేవారు, చక్కని వస్త్రాలను నేసేవారు, బంగారం, వెండి ఆభరణాలు తయారు చేసేవారు, ఇనుము, ఇత్తడి, రాగి వంటి లోహ పాత్రలు తయారు చేసేవారు.. సైనికులు, తాపీవారు, గుర్రాల శిక్షకులు, ఊడ్చేవారు, నీటిని తెచ్చేవారు, చెక్కతో, ఏనుగు దంతాలతో బొమ్మలు తయారు చేసేవారు.
- వీరు తయారు చేసిన వస్తువుల్లో (కుండలు, ఇటుకలు, ఇనుప, రాగి వస్తువులు) కొన్ని మాత్రమే తవ్వకాల్లో బయటపడ్డాయి.
- మహాజనపద కాలానికి ముందు నుంచే కంచాలు, కప్పులు వంటి పింగాణీ వస్తువులకు అందంగా రంగులు అద్దేవారు.
- నగరాల్లో వ్యాపారులు చేతి వృత్తుల వారి నుంచి వస్తువులు కొనుగోలు చేసి గృహపతులకు ఎక్కువ లాభానికి అమ్మేవారు.
- వ్యాపారులు విదేశాల నుంచి కూడా వస్తువులు తీసుకొని జనపదాల్లో అమ్మేవారు.
- వ్యాపారులు గుర్రాలు, ఒంటెలు, ఎద్దుల బండ్లు, గాడిదలతో వారాలు, నెలలు పర్వతాలు, మైదానాలు, ఎడారుల్లో ప్రయాణిస్తూ, వ్యాపారం నిర్వహిస్తూ అపార లాభాలు పొందేవారు.
- వారికి వచ్చిన లాభాలతో పెద్ద పెద్ద భవంతుల్లో డజన్ల కొద్దీ బానిసలతో విలాసవంతమైన జీవనాన్ని సాగించేవారు.

**రాజ్యం, సైన్యం, పన్నులు**

- మహాజనపదాలను రాజులు పరిపాలించేవారు. రాజులకు సొంత సైన్యం ఉండేది. దీని ద్వారా రాజులు ఇతర రాజ్యాల వారు దండెత్తకుండా రాజ్యాన్ని కాపాడేవాడు. ప్రజలు తమ ఆజ్ఞలను పాటించేటట్లు చేసేవారు.
- రాజులు రాజధాని నగరాల్లో నివసిస్తూ చెక్క, రాళ్లు, ఇటుకలు, మట్టితో చుట్టూ పటిష్టమైన కోటగోడలు నిర్మించేవారు.
- వీటన్నింటికి చాలా ఖర్చవుతుంది. సైనికులకు వారి కుటుంబాలకు ఆదాయం చూపించాలి. ఇటుకలు చేసేవారికి భవనాలు నిర్మించే వేల మంది స్త్రీ, పురుషులకు కూలి ఇవ్వాలి.
- సుమారు 2000 సంవత్సరాల నాటి సాంచీ స్థూపానికి చెందిన ఫలకంపై రాజు మందీ మార్బలంతో ఊరేగుతున్న దృశ్యం ఉంది.

**గోండుల గ్రామ పెద్ద పట్లా**

- వేరే గ్రామాల వారు దాడి చేస్తే గ్రామస్థులందరూ కలిసికట్టుగా పోరాడేవారు.
- గ్రామస్థులు సంవత్సరంలో ఒక రోజు 'పట్లా' పొలాల్లో వేతనం లేకుండా పని చేసేవారు. దీని ద్వారా లభించిన ఆదాయంతో అతిథులు, పండగ ఖర్చు భరించేవాడు.
- అందరి ప్రయోజనం ఉందని భావించినప్పుడు మాత్రమే తెగలోని సాధారణ ప్రజలు తెగ పెద్దతో సహకరిస్తారు. అతని ఆజ్ఞలు పాటిస్తారు.

**మహాజనపదంలోని రాజు**

- రాజులకు సొంత సైన్యం ఉంటుంది
- రాజు వ్యాపారులు, చేతివృత్తులు, గహపతుల నుంచి పన్నులు వసూలు చేసేవాడు
- పన్నులు చెల్లించకపోతే వారిని సైనికులు శిక్షించేవారు
- ప్రజలు రాజు ఆజ్ఞలు పాటించే విధంగా చూడటానికి ఉద్యోగులు, సైనికులు ఉంటారు.
- అదే విధంగా వ్యాపారులను సుదూర ప్రాంతాల వారితో వ్యాపారం చేయమని ప్రోత్సహించి వారి నుంచి తమ తరపున పన్నులు వసూలు చేయాలని గ్రామ పెద్దని రాజులు కోరేవారు. గ్రామ పెద్ద అధికారం, సంపద పెరుగుదలకు ఇది సాయపడింది.
- మగధ మొదటి రాజులైన బింబిసారుడు,



అతని కుమారుడు అజాత శత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- రాజు సిరిపందలతో గొప్పగా ఉండాలని కోరుకునేవారు. దీనికి రెండు మార్గాలున్నాయి. మొదటిది పన్నులు పెంచడం, రెండోది ఇతర రాజ్యాలను జయించడం.

**రాజ్యంలో వివిధ వర్గాల రాజులు చెల్లించే పన్నులు**

- గహపతులు- పండిన పంటలో ఆరో భాగం రాజుకు చెల్లించాలి. దీనికే 'భాగ' అని పేరు.
- వృత్తిపనివారు- ప్రతి నెల ఒక రోజు ఉచితంగా రాజుకు పని చేసేవారు
- పశువులు, గొర్రెలు కాసేవారు- జంతు ఉత్పత్తులు పన్నుగా చెల్లించేవారు
- వ్యాపారస్థులు- అమ్మిన వస్తువులపై పన్ను చెల్లించేవారు
- వేటాడేవారు, సేకరణ చేసేవారు- అటవీ ఉత్పత్తులు తోళ్లు, కలప వంటివి రాజుకు ఇచ్చేవారు.
- మహాజనపద కాలంలోనే నాణేల వాడకం ప్రారంభమైంది
- వ్యవసాయం, వ్యాపారాలు ప్రోత్సహించడం ద్వారా ఆదాయాలు పెంచుకోవడానికి రాజులు ప్రయత్నించారు.
- యుద్ధాల్లో జయించిన రాజ్యాలకు చెందిన పంటలు నాశనం చేసేవారు. గ్రామ దహనాలు, లూటీలకు పాల్పడేవారు. ఓడిపోయిన ప్రజలను బానిసలుగా మార్చి అమ్మేవారు.

**మగధ రాజ్యం**

- మగధ గంగా నదికి ఇరువైపులా విస్తరించి ఉంది.
- మగధ బలమైన రాజ్యంగా ఎదగటానికి కారణాలు: 1. గంగానది వ్యవసాయానికి అనుకూలించడం.

2. గంగానది సైనికులను తరలించడానికి ఉపకరించడం
3. మగధకు సమీపంలోని అడవుల నుంచి ఏనుగులు, కలప లభించడం.
4. ఏనుగులు యుద్ధాల్లో, కలప కోటల నిర్మాణానికి ఉపయోగపడేవి.
5. మగధ దక్షిణ భాగంలో ఇనుమ ఖనిజ నిక్షేపాలున్నాయి. వాటితో ఆయుధాలు తయారు చేసేవారు.

- బింబిసారుడు, అజాతశత్రువు, మహాపద్మనందుడు (ఇతని కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకు విస్తరించింది) మగధ రాజ్యాన్ని విస్తరించారు.
- అయితే అన్ని మహాజనపదాల్లో ఇలా లేదు. కొన్ని చోట్ల పాలకులు గోండుల నాయకుడు పట్లా వలె ప్రజలపై ఆధారపడి సంక్షేమానికి కృషి చేశారు. సంప్రదాయాలు పాటించేవారు.

**ప్రాక్టీస్ బిట్లు**

1. మహాజనపదకాలం నాటి భర్తుకా అంటే?
   1. గ్రామాధికారి
   2. వ్యవసాయదారుడు
   3. కూలీ పనివాళ్లు 4. సైనికులు
2. రైతులు రాజుకు చెల్లించే 'భాగ' పంటలో ఎన్నో భాగం?
   1. మూడో 2. నాలుగో
   3. ఐదో 4. ఆరో
3. మగధ రాజ్యానికి ఉత్తరంగా ఉన్న గణతంత్ర ప్రభుత్వం?
   1. వజ్జి 2. కురు
   3. ఛేది 4. పాంచాల
4. మహాజనపదాలు ఏ నదీ తీరంలో అధికంగా స్థాపించబడ్డాయి?
   1. సింధు 2. గంగా
   3. బ్రహ్మపుత్ర 4. గోదావరి
5. మగధ రాజ్యాన్ని వాయవ్యం నుంచి ఒడిశా వరకు విస్తరించిన మగధ పాలకుడు?
   1. అజాతశత్రువు
   2. బింబిసారుడు
   3. ధననందుడు
   4. మహాపద్మనందుడు

సమాధానాలు
1. 3 2. 4 3. 1
4. 2 5. 4

**వజ్జి-గణ రాజ్యం**

- మగధకు ఉత్తరంగా ఉన్న వజ్జి రాజ్యం ఒక గణతంత్రం
- ఈ రాజ్యాన్ని 'ఒక పరిపాలకుల బృందం' పాలించేది. కొన్నిసార్లు వేల మంది కలిసి పాలించేవారు.
- వీరిలో ప్రతి ఒక్కరూ 'రాజా' అని పిలిచేవారు.
- వీరు తరచుగా సమావేశమవుతూ చర్చల తర్వాత నిర్ణయాలు తీసుకునేవారు.
- ఈ సమావేశాలకు హాజరవ్వటానికి మహిళలు, బానిసలు, సేవకులకు అవకాశం లేదు.
- బుద్ధుడు, మహావీరుడు గణాలకు చెందినవారు. వీరిని అన్ని మహాజనపదాలు గౌరవించేవి.
- ఈ గణ రాజ్యాలను జయించడానికి రాజులు ఎంత ప్రయత్నించినా 1500 సంవత్సరాల పాటు అవి మనగగల్గాయి.

**ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

విద్య, ఉద్యోగ సమాచారం

## బీఎస్ఎఫ్‌లో...

**హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని బీఎస్ఎఫ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 9
- **పోస్టులు:** అసిస్టెంట్ కమాండెంట్, జూనియర్ ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్
- **అర్హతలు**, ఎంపిక, దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- **వెబ్‌సైట్:** https://rectt.bsf.gov.in

## 'ఇంటర్' ఉచిత ప్రవేశాలు

**రాష్ట్రంలోని వివిధ ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల్లో ప్రస్తుత 2024-25 విద్యాసంవత్సరానికిగాను ఇంటర్ ప్రవేశాల కోసం ఎస్సీ సంక్షేమ శాఖ ప్రకటన విడుదల చేసింది.**

- **కోర్సు:** ఇంటర్ ఫస్ట్ ఇయర్
- **ప్రవేశాలు కల్పించే సంస్థలు:** రాష్ట్రంలోని వివిధ ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు
- **అర్హతలు:** పదోతరగతితో కనీసం 7 జీపీఏ లేదా ఆపైగా జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, నవోదయ, ఎయిడెడ్, జెడ్పీ, మోడల్ స్కూల్స్, కస్తూర్బా పాఠశాలల్లో చదివిన విద్యార్థులు.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారు
- విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం ఎస్సీ/ఎస్టీలు అయితే రూ. లక్ష. బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులు అయితే రూ. రెండు లక్షలు మించరాదు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 30
- **వెబ్‌సైట్:** https://telanganaepass.cgg.gov.in

పోటీ పరీక్షల ప్రత్యేకం
డీఎస్సీ : పీఈటీ
గ్రూప్స్ : జనరల్ స్టడీస్

# నూతన ఆలోచనలను ప్రేరేపించే అంతర్గత సామర్థ్యం ఏది?

**టెట్ ప్రత్యేకం సైకాలజీ**

1. నూతన విషయాలను కనుక్కోవడం కానీ ఉన్న విషయాలను నూతన విధానంలో వ్యక్తం చేయడాన్ని ఏమంటారు?
   1) సహజ సామర్థ్యం
   2) సృజనాత్మకత
   3) ప్రజ్ఞ 4) వైఖరి
2. విభిన్న ఆలోచనా శక్తి సృజనాత్మకత అన్నవారు?
   1) సీఈ స్కిన్నర్ 2) అసుబెల్
   3) జె.జె.గిల్‌ఫర్డ్ 4) స్టాగర్న్, కర్వస్కి
3. వ్యక్తి తనలోని మూర్తిమత్వ, ప్రజ్ఞా లక్షణాల ఆధారంగా ఒక విషయాన్ని సొంతంగా చెప్పే సామర్థ్యమే సృజనాత్మకత అన్నది?
   1) అసుబెల్ 2) జేజే గిల్‌ఫర్డ్
   3) సీఈ స్కిన్నర్ 4) స్టాగర్న్, కర్వస్కి
4. ఎవరు చెప్పలేని విధంగా అసాధారణ రీతిలో చెప్పదగ్గ సామర్థ్యం సృజనాత్మకత అన్నవారు?
   1) సీఈ స్కిన్నర్ 2) జేజే గిల్‌ఫర్డ్
   3) స్టాగర్న్, కర్వస్కి 4) అసుబెల్
5. ఏదైనా ఒక విషయాన్ని పాక్షికంగా గానీ, పూర్తిగా కానీ కొత్తదనంగా చెప్పడమే సృజనాత్మకత అన్నవారు?
   1) అసుబెల్ 2) జేజే గిల్‌ఫర్డ్
   3) సీఈ స్కిన్నర్ 4) స్టాగర్న్, కర్వస్కి
6. కింది వాటిలో సృజనాత్మకత లక్షణాలు ఏవి?
   1) సార్వత్రికమైనది
   2) అనువంశికత ప్రభావం ఉండదు
   3) విద్య, శిక్షణతో మెరుగుపడుతుంది
   4) పైవన్నీ
7. సృజనాత్మకతకు దోహదపడే అంశాలు ఎన్ని ?
   1) 5 2) 6 3) 7 4) 8
8. సృజనాత్మకత 5 మూలకాలను కలిగి ఉంటుందని తెలిపినది?
   1) పార్కర్ 2) పోర్టర్
   3) స్కిన్నర్ 4) ఎవరూ కాదు
9. సృజనాత్మకత లక్షణాలు?
   1) పరిసరాల ఆధారంగా ఏర్పడుతుంది
   2) బహుళ దృష్టి కోణాల నుంచి గమనించడం
   3) ఆలోచనా చర్యల్లో సారస్వత
   4) పైవన్నీ
10. సృజనాత్మకత గల వ్యక్తుల లక్షణాలు?
    1) ఆలోచించే సామర్థ్యం ఎక్కువ
    2) ఆత్మ విశ్వాసం, జ్ఞాపకశక్తి, పట్టుదల, ఉద్వేగ స్థిరత్వం ఎక్కువ
    3) వీరిలో సర్దుబాటుతనం ఎక్కువ
    4) పైవన్నీ
11. సృజనాత్మకతకు దోహదపడే అంశాలు ఏవి?
    1) ధారాళత, సమ్యత
    2) వాస్తవికత, అవగాహన
    3) ప్రేరణ 4) పైవన్నీ
12. సృజనాత్మకత దశల గురించి సూచించినవారు?
    1) వల్లాస్ 2) రిచర్డ్ స్మిత్
    3) పై ఇద్దరు 4) స్కిన్నర్
13. 'Art of though' అనే గ్రంథం రచించినది?
    1) రిచర్డ్ స్మిత్ 2) వల్లాస్
    3) బింగ్‌హమ్ 4) ఫ్రీమన్
14. కింది వాటిలో సృజనాత్మకత లక్షణం కానిది?
    1) సృజనాత్మకత సార్వత్రికమైనది
    2)సృజనాత్మకతపై అనువంశికత ప్రభావం ఉంటుంది
    3) విద్య, శిక్షణతో మెరుగుపడుతుంది
    4) పరిసరాల ఆధారంగా ఏర్పడుతుంది
15. గుమస్తాలకు, ఇంజినీర్లకు కావాల్సిన పరిజ్ఞానాన్ని ఏ పరీక్ష ద్వారా అంచనా వేయవచ్చు?
    1) గుమస్తా సామర్థ్యం
    2) యాంత్రిక సామర్థ్యం
    3) సంఖ్యా సామర్థ్యం
    4) అమూర్త వివేచనం
16. PMA పరీక్షను రూపొందించినది ఎవరు?
    1) ఎల్.ఎల్ థర్‌స్టన్
    2) బినెట్
    3) వెన్‌మాన్ 4) హెరాల్డ్‌ఫోర్
17. కింది వాటిలో సహజ సామర్థ్య లక్షణం ఏది?
    1) పరిసరాల ప్రభావం ఉంటుంది
    2) సహజ సామర్థ్యాలను అంచనా వేయవచ్చు
    3) సహజ సామర్థ్యాలు నిరంతరం మారుతూ ఉంటాయి
    4) పైవన్నీ
18. సహజ సామర్థ్య లక్షణం కానిది ఏది?
    1) అనువంశికత ప్రభావం ఉంటుంది
    2) వ్యక్తిలో వచ్చే సహజసిద్ధ సామర్థ్యం
    3) శిక్షణ ద్వారా సహజ సామర్థ్యాలు మెరుగుపడవు
    4) వ్యక్తికి వ్యక్తికి తేడా ఉంటుంది
19. సహజ సామర్థ్యాలు దేని ద్వారా పెంపొందించబడతాయి?
    1) పరిసరాల ద్వారా
    2) అభిరుచి ద్వారా
    3) వైఖరుల ద్వారా
    4) ఏదీకాదు
20. కింది వాటిలో సరైన వాక్యం ఏది?
    1) సహజ సామర్థ్యాలను అంచనా వేయవచ్చు
    2) సహజ సామర్థ్యం అనేది వ్యక్తిలో స్వతసిద్ధంగా వచ్చే సామర్థ్యం, అంతర్గత శక్తి
    3) శిక్షణ ద్వారా సహజ సామర్థ్యాలు మెరుగుపడతాయి
    4) పైవన్నీ
21. వ్యక్తి ప్రత్యేక రంగాల్లో రాణించడానికి దోహదపడేవి ఏవి?
    1) సృజనాత్మకత 2) ప్రజ్ఞ
    3) సహజ సామర్థ్యాలు
    4) అభిరుచులు
22. స్పష్టంగా, అర్థవంతంగా వర్ణించే విధానాన్ని ఏమంటారు?
    1) సమ్యత 2) ధారాళత
    3) ప్రేరణ 4) అవగాహన
23. సృజనాత్మకత దశలను సూచించినవారు ఎవరు?
    1) వల్లాస్ 2) రిచర్డ్‌స్మిత్
    3) పై ఇద్దరు 4) పోర్టర్
24. నూతన ఆలోచనలను ప్రేరేపించే అంతర్గత సామర్థ్యం ఏది?
    1) సమ్యత 2) వాస్తవికత
    3) ప్రేరణ 4) ధారాళత
25. కొత్త అంశం సృష్టించబోయే ముందు దానికి సంబంధించిన అంశాలు మదిలో మెలగడాన్ని ఏమంటారు?
    1) నిరూపణ 2) సన్నాహం
    3) సంకేతం 4) భావనోత్పత్తి
26. కొత్త అంశాన్ని సృష్టించడానికి కావాల్సిన వస్తువు సామగ్రిని సమకూర్చుకోవడం, భావనలు ఏర్పరచుకోవడాన్ని ఏమంటారు?
    1) నిరూపణ 2) సన్నాహం
    3) సంకేతం 4) భావనోత్పత్తి
27. సృజనాత్మకత గల వ్యక్తి లక్షణాల్లో లేనిది?
    1) ఎక్కువగా ప్రశ్నించడం



    2) ప్రజాస్వామ్య నాయకత్వ లక్షణాలు కనబరచడం
    3) వయస్సుకు మించిన స్వైరకల్పన ఆట
    4) ఆలోచించే సామర్థ్యం తక్కువ
28. సృజనాత్మకత ఉద్భవించే దశ ఏది?
    1) సన్నాహ దశ
    2) భావనోత్పత్తి దశ
    3) అంతరదృష్టి దశ
    4) సంకేత దశ
29. అసాధారణ ఆలోచనలను ఉత్పత్తి చేయడం తద్వారా కొత్త విషయాన్ని కనుక్కోవడాన్ని ఏమంటారు?
    1) వాస్తవికత 2) ప్రేరణ
    3) సమ్యత 4) అవగాహన
30. కొత్తగా సృష్టించిన అంశాన్ని పలుమార్లు సరిచూసుకొని నిరూపించే దశను ఏమంటారు?
    1) అంతరదృష్టి 2) సన్నాహ
    3) నిరూపణ 4) భావనోత్పత్తి
31. నూతన, కొత్త భావాలు ఉత్పత్తి చేసే సామర్థ్యం ఏమిటి?
    1) ప్రేరణ 2) వాస్తవికత
    3) సమ్యత 4) ఏదికాదు
32. వ్యక్తి ఎలాంటి అవరోధం లేకుండా ఎన్ని గంటలైనా మాట్లాడగలుగుతాడు. దీన్ని ఏమంటారు?
    1) వాక్ చాతుర్యం
    2) మేధోమథనం
    3) సహజ సామర్థ్యం
    4) ఏదికాదు
33. వ్యక్తి నిత్యజీవిత కార్యక్రమాల్లో పాల్గొంటూనే కొత్త అంశానికి సంబంధించిన భావనల పరంపరను 'అచేతనంగా' గోపురంగా ఏర్పరచుకునే దశ?
    1) అంతర దృష్టి
    2) సన్నాహం
    3) నిరూపణ 4) భావనోత్పత్తి
34. రిమోట్ అసోసియేట్స్ పరీక్ష దేనికి సంబంధించినది?
    1) సృజనాత్మకత
    2) సహజ సామర్థ్యం
    3) ప్రజ్ఞ 4) మూర్తిమత్వం
35. గెట్‌జెల్స్, జాక్సన్ ఎన్ని రకాల పరీక్షలను ఉపయోగించి పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చని అన్నారు?
    1) 6 2) 5 3) 7 4) 8
36. ఇచ్చిన పదానికి సంబంధించిన వివిధ పదాలను రాయమనడం ఏ పరీక్ష?
    1) వ్యాక్యపూరణ
    2) పద సంసర్గ పరీక్ష
    3) వ్యాసపూరిత 4) ఏదీకాదు
37. కింది వాటిలో సృజనాత్మకత పరీక్ష ఏది?
    1) వల్లాస్ సృజనాత్మకత
    2) టోరన్స్ సృజనాత్మకత పరీక్ష
    3) పజిల్స్, రిడిల్స్
    4) పైవన్నీ
38. కింది వాటిలో సృజనాత్మకతకు సంబంధించినది?
    1) బ్రెయిన్ స్టార్మింగ్
    2) ఇంక్యుబేషన్
    3) కాపీయింగ్, ఇన్‌సైట్
    4) పైవన్నీ
39. గెట్‌జెల్స్-జాక్సన్ పరీక్షలు ఏవి?
    1) వస్తువుల ఉపయోగ పరీక్ష
    2) అదృశ్య ఆకారాల పరీక్ష
    3) మూడు వివిధ ముగింపులు
    4) పైవన్నీ
40. దత్త సమాచారం ఆధారంగా వీలైనన్ని గణిత సమస్యలను రూపొందించడం ఏ పరీక్ష?
    1) సమస్యలను రూపొందించడం
    2) అదృశ్య ఆకారాల పరీక్ష
    3) ప్రజ్ఞ పరీక్ష
    4) సహజ సామర్థ్య పరీక్ష
41. ఏ ప్రయోగ విధానంలో శాబ్దిక, అశాబ్దిక సామగ్రిని ఉపయోగించవచ్చు?
    1) మిన్నెసోటా పరీక్షలు
    2) గెట్‌జెల్స్-జాక్సన్ పరీక్షలు
    3) క్రీడోపాయం
    4) బోధన యంత్రాల ఉపయోగం
42. బ్రూనల్ కాన్సెప్ట్ అటెయిన్‌మెంట్ మోడల్ భావనలను పెంపొందించే పరీక్ష ఏది?
    1) మిన్నెసోటా పరీక్షలు
    2) బోధన యంత్రాల ఉపయోగం
    3) క్రీడోపాయం
    4) గెట్‌జెల్స్-జాక్సన్ పరీక్షలు
43. కత్తి వివిధ ఉపయోగాలను వివరించమనడం, కుక్క, పిల్లి మధ్య గల అన్ని పోలికలను చెప్పమనడం ఏ పరీక్షలోని అంశాలు?
    1) శాబ్దిక ప్రక్రియలు
    2) అశాబ్దిక ప్రక్రియలు
    3) మిన్నెసోటా పరీక్షలు
    4) శాబ్దిక, అశాబ్దిక ప్రక్రియలు
44. దత్త సామగ్రితో ఇచ్చిన పటం లేదా నమూనాలను పోలిన వాటిని నిర్మించమనడం ఏ ప్రక్రియలోని భాగం?
    1) అశాబ్దిక ప్రక్రియలు
    2) శాబ్దిక ప్రక్రియలు
    3) క్రీడోపాయం
    4) బోధనా యంత్రాలు ఉపయోగం
45. మిన్నెసోటా పరీక్షకు సంబంధించినది?
    1) చిత్ర నిర్మాణం
    2) వృత్తాల ఆధారంగా బొమ్మలు గీయడం
    3) చతురస్రాలను నూతన ఆకారాలుగా గీయడం
    4) పైవన్నీ
46. విషయాల పట్ల ఇష్టత లేదా ఆసక్తిని తెలిపేది ఏమిటి?
    1) అలవాటు 2) అభిరుచి
    3) వైఖరి 4) ఆలోచన
47. అభిరుచి నిగూఢ అభ్యసనం అయితే అవధానం చర్యలో చూపించేది అభిరుచి అవుతుంది అన్నవారు?
    1) మెక్‌డోగెల్ 2) షేన్
    3) గట్‌మన్ 4) థర్‌స్టన్
48. పిల్లలు తమ వ్యక్తిగత స్వస్థతను వేటితో తాదాత్మీకరణం గావించుకుంటారో వాటినే అభిరుచులు అన్నవారు?
    1) స్టాన్లీహాల్ 2) కార్నెజి
    3) షేన్ 4) మెక్‌డోగెల్
49. చిన్న పిల్లల మానసిక ఉల్లాసానికి మొదటి రిక్రియేషన్ మొదటి ప్రశ్నావళిని రూపొందించినవారు ఎవరు?
    1) థర్‌స్టన్ 2) గట్‌మన్
    3) స్టాన్లీహాల్ 4) కార్నెజి
50. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అభిరుచికి సంబంధించిన అధ్యయనాలు చేసిన వ్యక్తి ఎవరు?
    1) స్టాన్లీహాల్ 2) కార్నెగి
    3) థర్‌స్టన్ 4) షేన్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 1 | 4. 1 |
| 5. 4 | 6. 4 | 7. 1 | 8. 2 |
| 9. 4 | 10. 4 | 11. 4 | 12. 3 |
| 13. 2 | 14. 2 | 15. 3 | 16. 1 |
| 17. 4 | 18. 3 | 19. 2 | 20. 4 |
| 21. 3 | 22. 2 | 23. 3 | 24. 3 |
| 25. 2 | 26. 2 | 27. 4 | 28. 3 |
| 29. 1 | 30. 3 | 31. 3 | 32. 2 |
| 33. 4 | 34. 1 | 35. 2 | 36. 2 |
| 37. 4 | 38. 4 | 39. 4 | 40. 1 |
| 41. 3 | 42. 2 | 43. 1 | 44. 1 |
| 45. 4 | 46. 2 | 47. 1 | 48. 3 |
| 49. 3 | 50. 2 | | |

**పంతులు మధుబాబు**
స్కూల్ అసిస్టెంట్
జడ్పీహెచ్ఎస్
వెలువర్తి, మం.వలిగొండ
యాదాద్రి భువనగిరి జిల్లా
91103 07773

